# చెడిపోయేవాళ్ళు కావాలి

## యం.ఐ.కిషన్

"ప్రియమైన కుమారుడు రఘుపతికి,

నీ తండ్రి రమణయ్య ఆశీర్వదించి వ్రాయునది. ఇచ్చట మేమంతా క్షేమముగా యున్నాము. అచ్చట నీవున్నూ క్షేమముగా యున్నావని తలంచెదను.

ముఖ్యముగా వ్రాయునది ఏమనగా నీవచ్చట దుష్ట సాంగత్యము చేయుచున్నావని తెలియ వచ్చినది. ఈ విషయమందు నాకూ, మీ తల్లికి చాలా ఆందోళనగా యున్నది.

నాయనా రఘుపతీ ; దుష్టు డెన్నడూ తన పొరుగువాడు పచ్చగా వుంటే చూచి ఓర్వలేడు. మిక్కిలి మిక్కిలి వాణ్ణి కూడా తనవలె నాశనం చేయుడానికి ప్రయత్నిస్తాడు. కావున విజ్ఞు లెప్పుడూ తమంతట తామే దుష్టులకు దూరంగా వుండాలి.

నీవు చదువుకున్నవాడవు. గౌరవప్రద మైన ఉద్యోగములో వున్నవాడవు. లోక మేమిటో తెలియని వాడవుకావు. ఒక త్రాగు బోతూ, తిరుగుబోతూ అయినట్టి వ్యక్తితో స్నేహం చేస్తున్నావంటే దానివల్ల కలిగే నష్ట మేమిటో వూహించలేని పసివాడవుకావు. తాటి చెటు క్రింద కూర్చుని చల్ల త్రాగుతున్నానంటే లోకం ఒప్పుకోదు, నాయనా ; దుష్టునితో చెలిమి చేసినవాణ్ణి కూడా దుష్టుడనే అంటుంది. కాబట్టి నీవు ఇప్పటికన్నా మేలుకొని, ఆ వ్యక్తితో నీ స్నేహానికి స్వస్తి చెప్పవలసిందిగా. తండ్రిగా నీ హితవు గోరి చెబుతున్నాను. నా యందు గౌరవముంచి, నామాట మన్నిస్తావని ఆశిస్తాను.

పోతే, నీ వయసుకు ఒంటరితనం ఏమంత మంచిదికాదు. వచ్చే వేసవిలో నీ వివాహం జరి పించుట యుక్తమని నేనూ, మీ తల్లీ భావిస్తు న్నాము. కాగా అవతల మీ కళ్యాణత్తయ్య కూడా తొందర పడుతున్నది.

కళ్యాణత్తయ్య కూతురు రమ చూడచక్కని పిల్ల. చదువులో సరస్వతి. సంపదలో శ్రీలక్ష్మి. ఆ అమ్మాయిని వివాహం చేసుకోవడానికి నీకు అభ్యంతరం వుంటుందని మే మనుకోవడం లేదు. అయినా సరే ఈ విషయంలో నీ అభి ప్రాయ మేమిటో తెలియజేస్తే ఆ తర్వాతనే మా పెద్దలం మిగతా విషయాలు మాట్లాడుకుం టాము.

చెల్లాయి బాగా చదువుకుంటున్నది. నీకు వందనములు చెబుతున్నది. మీ అమ్మ నీకు తన ఆశీస్సులు తెలియజేస్తున్నది.

ఏ విషయమూ తెలియచేస్తూ వెంటనే జాబు వ్రాయి. ఇంతే సంగతులు.

ఇట్లు,

నీ తండ్రి— రమణయ్య వ్రాలు"

తండ్రి నుంచి వచ్చిన శ్రీముఖాన్ని చద వడం ముగించి. మడిచి జేబులో పెట్టుకుంటూ అనుకున్నాడు రఘుపతి— 'తన కిక మంచి మాటలతో చెప్పి లాభం లేదనుకొని ఈ పని చేశాడన్నమాట అనంత మాష్టారు' అని.

అవును. ఇది ఆయన పనే ; తను కృష్ణ మూర్తితో స్నేహంగా వుండటాన్ని ఖండిస్తూ లోగడ నాలుగైదుసార్లు హెచ్చరించాడు తనని అయినా వినిపించుకోలేదు తను. ఇహ ఇదిగాదు పనసుకొని నాన్నకు వ్రాశాడన్న మాట

పాపం.... అనంతంమాష్టారు అనవసరంగా శ్రమపడ్డాడు ; తన మనసుకి నచ్చినదాన్ని ఆచరించడంలో ఈ రఘుపతి ఒక్క నాన్ననే గాదు, ఆ దేవుణ్ణి కూడా లెక్క చెయ్యడు ; పాపం ఆయనకేం తెలుసా సంగతి ?

రఘుపతి మనసు చిర్నవ్వు నవ్వుకొంది. నవ్వి, మళ్ళీ ఆలోచించడం మొదలెట్టింది....


తనకీ వూళ్ళో పుద్యోగ మైనప్పుడు. 'మా వాడికి మీ వూళ్ళోనే వుద్యోగమైంది. కాస్త వాణ్ణో కంట కనిపెడుతూండు మంచికీ చెడ్డకీ' అని ఓ ఉత్తరం వ్రాసి తనను అనంతం మాష్టారి వద్దకు పంపాడు నాన్న. వాళ్ళిద్దరూ ఒకప్పుడు—కొన్ని సంవత్సరాలపాటు—ఏదో వూళ్ళో కలిసి పనిచేశారట. ఆ స్నేహాన్ని పుర స్కరించుకొని ఆయనపై ఆ బాధ్యత మోపాడు నాన్న.

అనంతంమాష్టారు పాపం చాలాసిన్సియరు. నాన్న ఒక టంటే ఆయనరెండు కళ్ళు కని పెడుతున్నాడు తనని అప్పట్నుంచి. కాబట్టే కదా—కృష్ణమూర్తి గురించి తనని పలుమార్లు హెచ్చరించాడాయన ;

తొలిసారి కృష్ణమూర్తి గురించి ప్రస్తావించి నప్పుడు హెచ్చరింపుగా కాకుండా. ఏదో యథాలాపంగా చెప్పినట్టే చెప్పాడాయన— "ఛూడ్డాయనా ; వాడలా తూల్తూతూగుతూ నడుస్తుంటే వాడి భుజంమీదచెయ్యేసి ప్రక్కన నీవు నడవటం.... ని గుణగణాలు బాగా తెలి సిన నాకే ఏదోలా అనిపించింది. తెలియనివాళ్లు ఏ మనుకుంటారు చెప్పు ;" అని.

రెండోసారి ఒకింత ఆందోళన వ్యక్తం చేశాడు—"ఎంత నిప్పులాంటి వాడివైనా మీద నీళ్ళు జల్లి బొగ్గుగా మార్చేస్తాయి, నాయనా, వ్యసనాలు ; నీవు వాడితో కలిసితిరుగుతున్నావు. వాడి బుదులు సోకకుండా జాగ్రత్త పడగలవో లేదోనని భయంగా వుంది నాకు" అంటూ.

**ఊబిలో కూరుకుపోతున్నవాడికి చెయ్యందించడం తెలివిమాలిన పనన్నాడు! వాడు చెయ్యి పట్టుకు గుంజితే ఆ వూబిలో మనం కూడా పడిపోయే ప్రమాదముందన్నాడు....**



మూడోసారి మందలించాడు— "చూణ్ణాయనా! నీలాంటి గుణవంతునికి అలాంటి దుష్టునితో స్నేహం ఎంత మాత్రం తగినది కాదు. నీ మేలుకోరి చెబుతున్నాను.... వాణ్ణి. వాడి స్నేహాన్నీ వదిలించుకో" అని.

ఆ తర్వాత అదే హితవును వేరే మాటల్లో చెప్పాడు.

ఆ వెనుక ఇంకొకలా చెప్పాడు.

అయితే ఆయన 'చూణ్ణాయనా!' అన్నప్పుడల్లా చూసి. ఆయన చెప్పిందంతా బుద్ధిగా (వినుకోకుండా) విన్నాడన్నమాటే గాని. ఆయన చేసిన హితోపదేశాన్ని మాత్రం బుర్రకెక్కించుకోలేదు తను.

దాంతో ప్రాణం విసిగి వుంటుం దాయనకి. ఏదో మేలు చేస్తున్నానని భావిస్తూ నాన్నకు వాళాడులా వుంది.

ఉద్ధరించాడు మహా!

ప్రపంచ జ్ఞానమంతా తమకే తెలుసనుకొనే ఈ పెద్దల్లో—నిజానికి ఏ విషయాన్నీ తార్కికంగా ఆలోచించే శక్తిలేదు! తమకు తోచిందే మంచనీ. అదే ఆచరణయోగ్యమనీ భావించే మూర్ఖత్వం మాత్రం వుంది!!

లేకపోతే ఏమిటి? కృష్ణమూర్తి దుష్టుడట-అతనితో స్నేహం తన పతనానికి దారితీస్తుందట!

ఏం- ఎందుకలా అనుకోవాలి? తనలోని మంచి కొంత అతన్లోనూ దూరి అతనే మంచివాడిగా మారిపోకూడదూ??

అలా ఎదురు ప్రశ్న వేస్తేనేమో పిలకాకి' అంటారు. 'వుండేలు దెబ్బ రుచి తెలియక ఎగిరిపడుతున్నా'వంటారు. అంటారు కాదు.... అన్నాడు అనంతం మాష్టారు.

దుష్టుడు. మంచివాడు.

ఎవడు దుష్టుడు? ఎవడు మంచివాడు?

కోతి గంతులేసే మనసుని కట్టడి చెయ్యలేని ప్రతివాడూ దుష్టుడే!

మనసుని అదుపులో పెట్టుకొని, పెద్దలంతా 'మంచి' అని నిర్దేశించిన దారిన నడిచే ప్రతివాడూ మంచివాడే!

వాడికి, వీడికీ మధ్యగల వ్యత్యాసం ఏమిటి?

చాలా స్వల్పం. వాడికి మనసుని కంట్రోల్ చేసుకోవడంలో లేని శక్తి వీడికున్నది.... అంతే! అయినప్పుడు.... వాడితో స్నేహంచేస్తే వాడి బలహీనతలన్నీ తనలో చొరబడిపోతాయని వీడెందుకు భయపడిపోవాలి? వాడిలో కొరవడిన ఆ 'మనసుని కంట్రోలు చేసుకునే శక్తి'ని వాడికీ అలవడేలా చేసి. వాణ్ణి మంచి త్రోవలోకి వీడెందుకు మళ్ళించకూడదు?

అలాగని అనంతం మాష్టారితో వాదిస్తే.... అప్పుడు దానికి ఆయనేమన్నాడు?—ఊబిలో కూరుకుపోతున్నవాడికి చెయ్యందించడం తెలివిమాలిన పనన్నాడు! వాడు చెయ్యి పట్టుకు గుంజితే ఆ వూబిలో మనం కూడా పడిపోయే ప్రమాదముందన్నాడు!

—ఉత్కృష్టమైన భావాల పొంగు పై చన్నీళ్ళ చిలకరింపు అది.

అఫ్‌కోర్స్ .... ఆయన వాదనలో కూడా ఒకింత నిజం లేకపోలేదు.... అయితే మట్టుకు?- ఎదుటి వ్యక్తి నూతిలో కూరుకుపోతుంటే వాణ్ణి ఆ నూతిలోంచి పైకి లాగటం సాటి మానవుని కర్తవ్యం కాదా? వాడెలాపోతే మనకెందుకులే అనుకోవడం మానవత్వానికి విరుద్ధంకాదా?

'కాదు కాబోదు' అనే వాళ్ళు కోకొల్లలుండొచ్చునుగాక. అలాంటివాళ్ళంతా రెండు చేతులా-అందినంతమట్టుకు-తమకై సుఖాన్ని దేవుకునే (అలా దేవుకోవడమే జీవిత పరమార్థంగాభావించే)స్వార్థపరులు. సంకుచితులు.

తాను మాత్రం ఎన్నటికీ అంతటి స్వార్థపరుడు కాలేడు అంతటి సంకుచితుడు కాబోడు. నలుగురితోపాటు 'నారాయణా' అనడం తన పద్ధతి కానేకాదు; అవును....

'సొంత లాభము కొంత మానుక పొరుగువానికి సాయపడవోయ్' అని ఉద్బోధించాడు గురజాడ. కానీ వాస్తవానికి ఆ మాత్రమే చాలదు. పొరుగువానికి సాయపడటంలో కొంత నష్టాన్ని కూడా భరించగలగాలి. ఆ ఔదార్యాన్ని అందరూ అలవరచుకోవాలి అప్పుడే అభ్యుదయ పథంలో మనిషి ముందడుగు వేయగలిగేది! అంతేకాని.... చెడును నిర్మూలించేస్తాం అంటూ కథ వ్రాస్తేనో. కవితలల్లితేనో పొలికేకలు వేస్తేనో, కత్తులు ఝళిపిస్తేనో అభ్యుదయం కాబోదు. రామరాజ్యం రాబోదు చెడు అనేది ఏ ఒక్కచోటనో మేటేసుకుపోయి లేదు-దాన్ని ఒక్కమారుగా నిర్మూలించేయడానికి. సర్వే సర్వత్రా అది అంతటా అలుము కొని వుంది. దాన్ని కనిపెట్టి ఎప్పటికప్పుడు మంచిగా మార్చుతుండాలి. అందుకు ప్రతి ఒక్కరూ తాము చేయగలిగిందంతా చేస్తుండాలి. అలా గాక. పైకి ఆదర్శాలు వల్లిస్తూ తీరా ఆచరణ విషయానికొచ్చేసరికల్లా ఎవరిమట్టుకు వాళ్ళు పిల్లిమెడలో గంట కట్టడానికి భయపడి పోయిన ఎలుకల్లా తోకలు ముడిచేస్తే ప్రయోజనం లేదు. ఇది అందరూ గ్రహించాలి.

అలలు అలలుగా తెర్లుకొచ్చిన ఆవేశాన్ని అదుపులో పెట్టుకోవడానికి చాలా కష్టపడ్డాడు రఘుపతి.

ఆ వెనుక తండ్రికి ప్రత్యుత్తరం వ్రాశాడు..

తన ఆవేశమంతా ఆ ఉత్తరంలో తొంగి చూడకుండా తగిన జాగ్రత్త వహించి, వీలైనంత సౌమ్యంగానే వ్రాశాడు.

* *

మండిపడ్డాడు రమణయ్య.

నిప్పు తొక్కిన కోతిలా చిందులేశాడు.

"ఏమండీ ఏం రాశాడు?" అని అడిగింది అయోమయంగా చూస్తూ అన్నపూర్ణమ్మ.

"ఏం రాశాడా? చదవేసినందుకు చెడికూరున్నాడు-దౌర్భాగ్యుడు! ఏం రాస్తాడు?" అంటూ ఏం వ్రాశాడో చెప్పకుండా. చేతిలోని ఉత్తరాన్ని నేలకేసి కొట్టి.... విసవిసా వీధిలోకెళ్ళిపోయాడు రమణయ్య.

తెల్లబోయిన అన్నపూర్ణమ్మ తేరుకోవడానికి కొద్దిక్షణాలు పట్టాయి ఆ వెనుక నేలమీది ఉత్తరాన్ని తీసి చదివిందామె....

ఏదో వానాకాలపు చదువు మాత్రమే చదివిన ఆవిడకి ఆ ఉత్తరంలోని అనేక పదాలు అపరిచితాలు కావడంవల్ల ఆ ఉత్తరమంతా సమగ్రంగా అర్థం కాకపోయినప్పటికీ, అందులో భర్తకు కోపాన్ని కలిగించిన అంశాలేమిటో అర్థం చేసుకోవడంలో మాత్రం ఆమె పొరబడలేదు.

అవి;

"ఎవరో ఏదో వ్రాసారని నేనిక్కడ దుష్టసాంగత్యం చేస్తున్నానని మీరు కంగారుపడనవసరంలేదు. నేను స్నేహం చేస్తున్న కృష్ణమూర్తి దుష్టుడేంకాదు. నిజానికి అతని మనసు చాలామంచిది. కానీ.... అతను దుర్‌వ్యసనాలకు దాసుడంతే! ఆ వ్యసనాలనుండి అతణ్ణి దూరం చేసి. మంచి మనిషిగా తీర్చిదిద్దటానికి నేను ప్రయత్నిస్తున్నాను. నా ఈ ప్రయత్నంలోని మంచిని అర్థంచేసుకుంటారని ఆశిస్తున్నాను"

"కళ్యాణత్తయ్య కూతురిలో వేలెత్తి చూపడానికి ఏ లోపమూ లేదు. నిజమే .... రమ రూపానికి రంభ. చదువులో సరస్వతి. సంపదలో శ్రీలక్ష్మి. అయితే రమలో అన్ని అర్హతలూ వున్నాయి కాబట్టి కళ్యాణత్తయ్యకి రమ పెళ్ళి ఓ సమస్య కానేకాదు. నేను కాకపోతే నన్ను తలదన్నే మరొకణ్ణి అల్లునిగా తెచ్చుకోగలదు, అందుకే రమని చేసుకోవడం నాకిష్టంలేదు.

తమకు 'పెళ్ళి' అనేది ఓ గగనకుసుమంగా భావించేంత నిర్భాగ్యపుస్థితిలో ఈ దేశంలో అనేక మంది ఆడపిల్లలన్నారు. రమలాంటి వాళ్ళను చేసుకోవడానికి వరులకు లోటేంలేదు. కానీ.... అలాంటి నిర్భాగ్యులను చేసుకోవడానికి ముందుకొచ్చేవాళ్ళు కరువైపోతున్నారు. అందుకే .... అలాంటి దుర్భరస్థితిలోనున్న ఏ బీద పిల్లనో వివాహం చేసుకొని. ఒక జీవితాన్ని కాంతివంతం చెయ్యాలని నేను కోరుకుంటు



దాక

"ఇందాకా ఎందాకా వెళ్లావురా?" అడిగాడు రాము సోమూని.


"పీ తలకాయ 'దాకా' "! నుగ్గా అన్నాడు సోము.


"నా తలకాయ 'దాక' అయితే నీ తలకాయ 'కూటికుండా'?" రుసరుసలాడాడు రాము.

-కె. ఆనందరావు (రేపల్లె)

బూతు

-పండరినాథ్






## తెలీని పని

ఇంటర్వ్యూకివచ్చాడు పాండురంగారావ్

"ఏమీ ఎక్స్‌పీరియన్స్ లేకుండా నాలుగు వందలు జీతం ఎలా ఇయ్యడం మీకు?" అడిగాడు మేనేజర్

"తెలీనిపని. ఎ. తో కష్టపడి నేర్చుకుని చెయ్యాలి కదండీ..." అన్నాడు పాండు రంగారావ్.

-బి.వి. మల్లిఖార్జునం (హైద్రాబాద్)

న్నాను. నా ఈ ఆదర్శానికి అనువైన అమ్మాయి తటస్థపడినప్పుడు నేనే మీకు తెలియజేస్తాను. అంతవరకు నా వివాహం విషయం మీరు మరచిపొండి"

"ఏమిటో.... వీడికిగాని మతిపోలేదుకదా?!" అనుకొని, నిటూర్చింది అన పూర్ణమ్మ ఆ ఉత్తరం చదివి.

* * *

తండ్రినుంచి ఈసారి చాలా ఘాటైన ఉత్తరమొచ్చింది రఘుపతికి.

అయితే తండ్రి అంత ఘాటుగా తిట్టిపోసినా కూడా ఆ ఉత్తరానికి రఘుపతి ఎంతమాత్రం బెదిరిపో లేదు.

కృష్ణమూర్తితో తన స్నేహానికి స్వస్తి చెప్పలేదు. రమని పెళ్ళాడే విషయాన్ని పునరాలోచించనూలేదు.

* * *

రఘుపతికి కృష్ణమూర్తితో పరిచయం ఒకింత చిత్రంగా జరిగింది—

ఓనాడు ఆఫీసునుంచి ఇంటికొస్తున్నాడు రఘుపతి

ఎదురుగా రోడ్డుమీద ఓ యువకుడు తప్ప తాగి తూలుతూ నడుస్తున్నాడు. అతనికి కాస్త ముందుగా కొందరు చిన్నపిల్లలు చెట్టాపట్టా లేసుకుని బళ్ళునుంచి ఇళ్ళకు పోతున్నారు.

అంతలో పిచ్చిపట్టిన గుర్రంలా పరుగు తీస్తూ రాసాగింది ఎదురుగా ఓ లారీ దాన్ని చూసి బెదిరిపోయిన పిల్లలు ఎవరికి తోచినట్టు వాళ్ళు అటుప్రక్కకో ఇటుప్రక్కకో గెంతారు

ఆ గెంతడంలో ఓ పాప రోడ్డుమీద పడిపో యింది

త్రాగుబోతు "పాపా!" అని అరిచాడు అరవడమే కాదు.... ఆ పాపని రక్షించడం కోసం ముందుకురికాడు!

అయితే ఇతని సహాయం అక్కర్లేకుండానే ఆపాప తనంతటతానే లేచి ప్రక్కకి వెళ్ళి పోయింది. కానీ, ఒళ్ళు స్వాధీనంలో లేని ఆ త్రాగుబోతు మాత్రం రోడ్డుమీద పడి పోయాడు. గబుక్కున లేవలేకపోయాడు. రయ్యిమని దూసుకొచ్చిన లారీ అతణ్ణి తాకీ తాకనట్టుగా తాకి, ఆగిపోయింది

అంతా రఘుపతి చూస్తుండగా....క్షణాల్లో జరిగిపోయింది.

ఆ త్రాగుబోతుకి ప్రాణాపాయం కలక్క పోయినా, కాస్త గట్టిదెబ్బలే తగిలాయి.

మైకంలో వుండికూడా ఆపాపని రక్షించడం కోసం ఆ త్రాగుబోతు చూపిన తెగువకి—మురిసి పోయింది రఘుపతి మనసు.

చెడునిచూసి చటుక్కున ఏవగించుకునే అలవాటులేని రఘుపతికి మంచిని చూసి వెంటనే మురిసిపోయే అలవాటుమాత్రం వుంది.

మానవత్వాన్ని ప్రదర్శించగల అవకాశ మొచ్చినప్పుడలా మంచి మనసుతో ముందడుగు వేసే రఘుపతి ఆ త్రాగుబోతుని హాస్పిటల్లో జేర్చే భారాన్ని తనమీద వేసుకున్నాడు— ఆ డ్రైవర్ ప్రతిమాలడంవల్ల.

ఏక్సిడెంట్ అనగానే చుట్టూజేరిన నలుగురూ ఆ డ్రైవర్ని ఆరడి పెట్టబోయారు—పోలీసులను పిలుస్తాం, అది చేస్తాం ఇది చేస్తాం, నిశాడు తీస్తాం అని. కానీ....రఘుపతే అందరికీ సర్ది

చెప్పి, అతడికి విముక్తిని ప్రసాదించాడు. ఆతర్వాత ఆ త్రాగుబోతుని రిక్షాలో హాస్పిటల్‌కి తీసుకెళ్లాడు. రమణయ్య అనంతం మాష్టార భాషలో చెప్పాలంటే-కోరిలంపటాన్ని అంటించుకున్నాడు!

ఆ పరిచయంలో .... ఆ త్రాగుబోతులోని మంచితనపు వాసనలను పసిగట్టి, అతనితో స్నేహం చేశాడు. అతణ్ణి సంస్కరించి అతని లోని మంచితనానికి అతణ్ణి పట్టి పీడిస్తున్న దుర్వ్యసనాలను దూరంగా తరిమేసే శక్తిని సమకూర్చాలని నిశ్చయించుకున్నాడు.

ఆ త్రాగుబోతే కృష్ణమూర్తి!

* * *

కాలక్రమేణా రఘుపతి కృష్ణమూర్తుల స్నేహం పెరిగి అనుబంధంగా రూపాంతరం చెందింది


తనకు తానై ఓ నిర్ణయాన్ని తీసుకున్న తర్వాత ఎవరెన్ని చెప్పినా సరే ఆ నిర్ణయాన్ని మార్చుకునే అలవాటులేని రఘుపతి ఆ అను బంధాన్ని మరింతగాపెంచాడు.

అపైన-కలిమితో బలిమితో సాధించలేని కొన్ని ఘనకార్యాలను చెలిమితో సాధించవచ్చని రుజువు చేశాడు....!

కానీ—అనుకున్నది సాధించిన రఘుపతిని ఆనందంలో తేలియాడనియ్యకుండా ఓఅపనింద అడొచ్చి కూర్చుంది....

నక్కెక్కడ?—నాగలోకమెక్కడ? ఆ రఘుపతి ఎక్కడ?- ఈ జులాయివెధవ కృష్ణగాడెక్కడ? అతగాడు వీడితో రాసుకు పూసుకు తిరుగుతున్నాడంటే కారణంలేకుండా వుంటుందా?-వుండే వుంటుంది. అయితే ఇంకే ముంది? వీడికుందిగా ఓ చెల్లెలు.... ఆ వన్నె

రిపేరు -ఆర్వీ



ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న

# ఆంధ్రభూమి
సచిత్ర మాస పత్రిక

వచ్చేస్తోంది! వచ్చేస్తోంది!!

'నేటి మాసపత్రికలలో మేటిపత్రిక' అని చెప్పడానికి ప్రారంభ సంచికలో మచ్చుకు కొన్ని ముచ్చట్లు!

* మొదటి బహుమతి పొందిన పోటినవల
* పోటినవలల పోటీ ఫలితాలు
* సాహిత్య అకాడెమీ అవార్డు అందుకున్న డా. సి. ఆనందారామం, పోల్కంపల్లి శాంతాదేవి సీరియల్స్
* ఈనెల ప్రత్యేకం(?) - పులికంటి కృష్ణారెడ్డి
* కార్టూన్ మినీకథ, ఫొటో కార్టూన్, ఇదీ భారతం, క్రయిమ్‌కథ, ఈ కథ ఇంతే, విజ్ఞాన భూమి, వనితా వేదిక, కామశాస్త్రం, ఇంటర్‌వ్యూ, పుణ్యభూమి, యక్షప్రశ్నలు, సినిమా మొదలైన అనేక శీర్షికలు!
* ప్రముఖ రచయిత(త్రు)లు మధురాంతకం రాజారాం, బలివాడ కాంతారావు, భూపతి, మల్లాది వెంకట కృష్ణమూర్తి, పాలకోడేటి సత్యనారాయణరావు, ద్విభాష్యం సూరీడు, డాక్టర్ కె. వి. కృష్ణకుమారి, ఆలేటినాగమణి కథలు.
* పాఠకులు ఆసక్తిగా పాల్గొనడానికి ఛాయాగీతం, క్విజ్‌పోటీ
* పేజీ పేజీలోను మీరు మోజుపడే కార్టూన్‌లు, జోకులు, ట్రిమీలు.... ఎన్నెన్నో!

సరికొత్త గెటప్‌లో వెరైటీ పత్రిక
జూన్ సంచిక మేలోనే విడుదల!

మార్కెట్‌లో వున్న పత్రికలన్నింటికంటే
ఎక్కువ పేజీలు 228

వెల మామూలే 3 రూపాయలు



## తాగుబోతు

"తాగుబోతులంటే నాకు చాలాఅసహ్యం" అంది అమ్మాజీ.

"నిజమా!" అడిగాడు రావ్.

"ప్రామిస్." అంది అమ్మాజీ.

"అయితే నన్ను కూడా అసహ్యించుకోవాలి."

"ఏమిటి నువ్వు కూడా..."

"రోజూ తాగుతాను. అది లేకపోతే బ్రతకలేను... నిజం... టీ తాక్కుండా... నిన్ను చూడకుండా ఒక్కరోజు కూడా వుండలేనూ" అన్నాడు రావు

-కొండ్‌పూడి (కొండ్‌పూడి)

లాడిని అతగాడి మీదకి కమ్మించి డబ్బుగుంజేసున్నాడన్నమాట! అందుకే అతగాడెప్పుడూ వీడింట్లోనే....రఘుపతీ కృష్ణమూర్తుల అనుబంధం అర్దంగాక, అలా వూహాగా:ం చేసింది లోకం.

చేసి వూరుకోలేదు. కోడై కూసింది.

కూసి వూరుకోలేదు. కాకై పొడిచింది.

అయితే కోళ్ళనీ. కాకుల్నీ చూసి బెదిరిపోయే పిరికివాడు కాదు రఘుపతి. కృష్ణమూర్తి చెల్లెలి మెళ్ళో మూడుముళ్ళూవేసి శాశ్వతంగా వాటి నోళ్ళు ముయ్యించాడు!

* * *

"నేను ముందేచెప్పాను దుష్టులకుదూరంగా వుండాలా అని. విన్నాడా వీడు. వెధవ?.... పెద్దలమాట వినకపోతే ఏమవుతుంది?.... చూడు....వాడు వీణ్ణి చెడగొట్టిగాని వదల్లేదు. లక్షణమైన కుర్రాడికి కాణీ కట్నమియ్యకుండా చదువూ చట్టుబండ ల్లేని ఆ చీకిరికళ్ళదాన్ని అంటగట్టేశాడు" అని నెత్తీనోరూ బాదుకున్నాడు రమణయ్య కొడుకు చేసిన నిర్వాకం తెలుసుకొని.

అవును .... రఘుపతిలా చెడిపోయేవాళ్ళు ప్రస్తుతం ఈ సమాజానికి ఎంత అవసరమో రమణయ్యలాంటి వాళ్ళకు తెలియదు.

రమణయ్యలు రఘుపతులను హర్షించలేరు!